మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 165 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

సోమవారం 12 ఆగష్టు 2024

## ఏటా 6 లక్షల ఎకరాలకు నీరిస్తాం

### సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతం

- ఈ దిశగా కృషిచేస్తున్నాం : మంత్రి ఉత్తమ్
- రీడిజైన్ పేరుతో గత పాలకులు వేల కోట్లు వృథా చేశారు
- మంత్రులు పొంగులేటి, తుమ్మల
- ఆగస్టు 2026 నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు నీరందిస్తామని వెల్లడి





భద్రాద్రి (ప్రజా మంటలు): సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలోని మూడు కీలకమైన పంప్‌హౌజ్‌లను తెలంగాణ మంత్రులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం భారీ ట్రయల్ రన్ నిర్వహించారు. ఆగస్టు 15న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టు అధికారిక ప్రారంభోత్సవానికి ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ట్రయల్ రన్ కీలక మైలురాయిగా నిలిచింది. తొలుత అశ్వారావుపేట నియోజకవర్గం ముల్కలపల్లి మండలం పూసుకుడెం వద్ద సీతారామ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు, అక్కడ రెండో పంప్ హౌస్ ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. అనంతరం ముల్కలపల్లి మండలం కమలాపురం గ్రామానికి వెళ్లి మూడో పంప్‌హౌస్ ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా వైరాలో వారి పర్యటన చివరి విడతగా ఆగస్టు 15న ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. 2026 ఆగస్టు నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో పునరుద్ఘాటించారు. ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రారంభించడమే కాకుండా.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇది రైతులకు ఎంతో ఉపశమనాన్ని అందించగలదని మరియు వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వ మద్దతును మరింత బలోపేతం చేయనుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు అసంపూర్తిగా వదిలేసిన సీతారామ ప్రాజెక్టు ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యే దశకు చేరుకుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నందున ప్రతి ఎకరాకు నీరు చేరేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ద్వారా పూర్తి ఆమోదం పొందిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గోదావరి నది నుండి 67 టిఎంసిల నీరు అందుతుందని. ఆగస్టు 2026 గడువులోగా ప్రాజెక్టు పరిధిలోని ప్రతి ఎకరాకు నీరు చేరేలా ఈ కేటాయింపు కీలకమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టులో ఏన్కూరు లింక్ కెనాల్ పేరును రాజీవ్ కాలువగా మారుస్తామని ఇది ప్రాంతం అంతటా సాగునీటిని స్థిరీకరించడంలో కీలకంగా ఉంటుందని వివరించారు. పాలేరు ప్రాం తానికి గోదావరి నీటిని తీసుకురావడానికి కీలకమైన యాతలకుంట, జులూరు పాడు టన్నెల్స్ వంటి డిస్ట్రి బ్యూటరీ కాలువలు, కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిర్దిష్ట ప్రదేశాలలో రైల్వే క్రాసింగ్‌లకు సంబంధించిన సవాళ్లను కూడా మంత్రి రెడ్డి ప్రస్తావించారు, నిర్మాణంలో జాప్యాన్ని నివారించడానికి రైల్వే అధికారులతో సహకరించాలని అధికారులను కోరారు. సుప్రీంకోర్టు, కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందడంపై అధికారులు దృష్టి సారించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. నిర్మాణ జాప్యాన్ని నివారించడానికి 34.561,37.551 కిలోమీటర్ల రైల్వే క్రాసింగ్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ప్రాజెక్టు లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి 3,000 ఎకరాలతో కూడిన ప్యాకేజీ 1 మరియు 2 కోసం తక్షణ భూసేకరణ అవసరమని

మిగతా 2లో..



## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

- ఏఐ ఆధారిత డేటా సెంటర్ పై చర్చలు
- అమెరికా పర్యటనలో కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు
- చర్చలు విజయవంతమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటన
- తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్న సంస్థ వైస్ ప్రెసిడెంట్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదారాబాద్లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

## కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్‌గేట్

- వృధాగా పోతున్న నీరు - దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



కర్నాటక (ప్రజా మంటలు): కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర డ్యాం 19 వ గేటు కొట్టుకుపోయింది. గత కొద్ది రోజులుగా జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. చైన్ లింక్ తెగిపోవటంతో డ్యాం గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ గేట్ నుంచి 40వేల క్యూ సెక్కుల నీరు వృథాగా పోతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నదిలో భారీగా వరద ఉంది. మొత్తంగా లక్ష క్యూసెక్కుల నీరు నదిలో ప్రవహిస్తోందని కర్నూలు – మహబూబ్ నగర్ జిల్లాల్లోని నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. తుంగభద్ర గేటు కొట్టుకుపోవడంపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్?లతో మాట్లాడారు. తాత్కాలిక గేటు ఏర్పాటు చేయటంపై టీబీ డ్యాం అధికారులతో మాట్లాడి తగిన సహకారం అందించాలని మంత్రి పయ్యావుల కేశవ్?ను సీఎం ఆదేశించారు. తాత్కాలికంగా స్టాప్‌లాక్ గేటు ఏర్పాటు చేయడానికి ఇబ్బందులు ఉన్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. టీబీ డ్యాం 1960లో నిర్మించిన పాత డిజైన్ కావడంవల్ల స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి నెలకొందని మంత్రి పయ్యావుల, చంద్రబాబుకు తెలిపారు. అలాగే నీటిపారుదలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో సీఎం మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

### పొలిట్రిక్స్

గారెంటీ స్కీములతో
గద్దెనెక్కు మాయలు,
అదేమంటే అన్నాయ్
కొత్త ట్రెండని ఫోజులు !

ఇంద్రజాల మహిమలు
నిలువవోయ్ ఎల్లకాలం ,
కడుపు మాడినపుడు
కదుల్తుంది ప్రజాగలం !

- న్యాలకంటి నారాయణ
9346200066

## అమెరికాకు తలవంచద్దనే రాజీనామా చేశా

- బంగ్లాదేశ్‌లో అల్లర్ల వెనుక అగ్రరాజ్యం - సెయింట్ మార్టిన్ ద్వీపం కోసమే కుట్ర
- షేక్ హసీనా సంచలన ఆరోపణ
- ఓ ఆంగ్ల పత్రికకు సందేశం పంపిన బంగ్లా మాజీ ప్రధాని



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు తర్వాత ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ వచ్చిన హసీనా, ఇటీవల జరిగిన పరిణామాలపై ఓ ఆంగ్ల పత్రికకు సందేశం పంపారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులకు అమెరికానే కారణమని ఆమె ఆరోపించారు. తాను మృతదేహాల ఊరేగింపును చూడాలను కోలేదన్న ఆమె, వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్నారని విమర్శిం చారు. అందుకు తాను అంగీకరించలేదన్న హసీనా, అందుకే ప్రధాని పదవికి రాజీనామా చేశానని ఆంగ్ల పత్రికకు చెప్పారు. ఒక వేళ తాను సెయింట్ మార్టిన్ ద్వీపంపై సార్వభౌమత్వాన్ని అప్పగించి అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే తన పదవి పోయేదికాదని పేర్కొన్నారు. దయ చేసి అతివాదుల మాయలోపడొద్దని బంగ్లాదేశ్ దేశ ప్రజలను కోరుతున్నట్లు ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. చాలా మంది నాయకులు, కార్యకర్తలు హత్యకు గురైన విషయం తెలిసి ఆవేదన చెందినట్లు హసీనా తెలిపారు. పలువురు పార్టీ సభ్యుల ఇళ్లను ధ్వంసం చేశారన్న ఆమె భగవంతుని దయవల్ల త్వరలోనే తిరిగి వెళతానని, అవామీ లీగ్ మరోసారి నిలబడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో హసీనా కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటుచేసుకోవడానికి ఒక దేశానికి అనుమతిస్తే తన ఎన్నిక సాఫీగా జరిగేలా చేస్తామని ఆఫర్ ఇచ్చారన్నది ఆ ప్రకటన సారాంశం. ఈ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయిఉంటుందనే ప్రచారం జరిగింది. ఒక దేశానికి బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తే తనకు ఏ సమస్యా ఉండేది కాదన్న హసీనా, ఇది చూడటానికి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తుందని తెలిపారు. కానీ వారి లక్ష్యం ఎంతదూరం వెళుతుందో తనకు తెలుసునని ఆ ప్రకటనలో హసీనా వివరించారు.

### ప్రజా నాడి




## కొత్త వంగడాల వల్లే ఆహారభద్రత

- 109 రకాల కొత్త వంగడాలను విడుదల చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): వ్యవసాయ దిగుబడులను పెంచడం సహా, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా అభివృద్ధి చేసిన వివిధ రకాల వంగడాలను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. అధిక దిగుబడి, వాతావరణ మార్పులను తట్టుకోగలగడం సహా అధిక పోషక విలువలు కలిగిన 109 రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటల విత్తనాలను ప్రధాని ఆవిష్కరించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి– ఈ కొత్త వంగడాలను అభివృద్ధి చేసింది. ఇందులో స్వల్పకాలిక పంటలకు సంబంధించి 61 రకాలు, 34 ఫీల్డ్ క్రాప్స్, 27 ఉద్యానవన రకాలు ఉన్నాయి. దిల్లీలోని పుసా ప్రాంగణంలో ప్రధాని మోదీ ఈ వంగడాలను ఆవిష్కరించారు. అనంతరం రైతులు, శాస్త్రవేత్తలతో చర్చించారు. ప్రకృతి సేద్యాన్ని పెంపొందించడం సహా, ఆర్గానిక్ ఆహారాన్ని ఎక్కువగా తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యేడా. సంజయ్ కుమార్




బీర్పూర్ ఆగస్ట్ 11(ప్రజా మంటలు): మండలము కోల్వాయి గ్రామ రామాలయం కళ్యాణ మంటపం లో బీర్పూర్ మండలానికి చెందిన 86 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 65 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మందాటి సాగర్,నాయకులు నారపాక రమేష్,ముక్క వెంకటేష్ యాదవ్, అన్నమనేని మహేందర్ రావు,జక్కినపెల్లి శ్రీనివాసరావు, మాజి సర్పంచులు చుంచు నరేందర్,మెసు యేసు దాసు,చిక్రం మారుతి, అజ్మీరా ప్రభాకర్,బోడ సాగర్, పర్వతం రమేష్, దోసరపు శ్రీను, ఎలంగందుల అశోక్,బందేల రాజేశం, ఎంపీటీసీ ఎడ్ల సుశిన్, జక్కుల చంద్రయ్య, నాయకులు రామకిష్ట గంగాధర్, ఎనుమట్ల హరీష్ మిట్టపెల్లి గంగన్న, కేశవులు, శీలం రవి,మ్యాడ మల్లేష్, బొద్దుల నర్సయ్య,చిర్ణేని శ్రీనివాస్, జలపతి, వినోద్, చెన్న సంతోష్,మోత్కూరి సతీష్,రాకేష్,అగస్టిన్,శంకర్,లక్ష్మణ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరు గ్యారంటీ లో అమలు కు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం పక్షాన ఉండి అభివృద్ధికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు తో,నాయకులు తో పార్టీ లకు అతీతంగా మంచి అనుబంధం ఉందన్నారు. 31 వేల కోట్ల తో ఏక కాలం లో రుణ మాఫీ అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం తో ప్రజారోగ్యం మెరుగు పడుతుందన్నారు. సిఎం సహాయనిది నిరుపేదల పాలిట ఒక వరం అన్నారు

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

### ఆగస్టు 12... జాతీయ గ్రంథాలయ దినోత్సవం

భారత దేశంలో అకడమిక్ లైబ్రరీలతోపాటు, పబ్లిక్ లైబ్రరీలలో అభివృద్ధికి, గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషంగా కృషి చేసిన ఎస్.ఆర్ రంగనాథన్ పుట్టినరోజైన ఆగస్టు 12న జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా ప్రకటించి దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.

లెక్కల ప్రొఫెసరైన డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ 1923లో మద్రాసు యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా చేరాడు. తనకు దొరికిన ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకొని గ్రంథాలయ వ్యవస్థకు సంబంధించిన ప్రపంచవ్యాప్త ధోరణులను పరిశీలించి, 1924లో క్లాసిఫికేషన్, 1933లో గ్రంథాలయ కేటలాగుల్ని తయారు చేయడానికి ఒక కొత్త కోడ్‌ను రూపొందించాడు. కోలన్ క్లాసిఫికేషన్ అని పిలిచే ఈ వర్గీకరణ పద్ధతిని దేశంలోని అనేక గ్రంథాలయాలు అనుసరిస్తున్నాయి.

పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో బాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం జాతీయ గ్రంథాలయ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి ?వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారు మ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు.

మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం.

అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలం లోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణం గానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది.

గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అప్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితశౌ








## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్

జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు. ఆదివారం పట్టణంలో పరేడ్ గ్రౌండ్లో లో స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం త్వరితనగా తగిన అన్ని పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శాంతి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గొల్లపల్లి ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శాంతి పిల్లల హాస్పటల్ డా " కళ్యాం దీపక్ రెడ్డి, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిని చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, డాక్టర్ దీపక్ రెడ్డి ని సన్మానించారు శాంతి హాస్పటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావు మల్లక్క-సత్తయ్య, రెవెళ్ల సత్యనారాయణ, సంగెం తిరుపతి, గడప రవి, రంగ మల్లేశం, మోహన్ పాల్గొన్నారు.

## ఏటా 6 లక్షల ఎకరాలకు నీరిస్తాం

ఆయన వివరించారు. ఈ పనులు పూర్తయితే 3.40 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరించడంతోపాటు అదనంగా 2.60 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ప్యాకేజీలు 1 మరియు 2 కోసం అవసరమైన మిగిలిన 1,658 ఎకరాల భూమిని తక్షణమే సేకరించడంపై కీలక దృష్టి సారించామని ఈ ప్యాకేజీలను సకాలంలో పూర్తి చేయడం ద్వారా 3.40 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరించి, సాగునీరు తీసుకురావడానికి ప్రజల సహకరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. "సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీటికి అందిస్తుంది, ఇది వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి మరియు రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తుందని. ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రీడిజైనింగ్ పేరుతో గత పాలక వర్గం అసమర్థత, వృథా ఖర్చుతో ప్రాజెక్టు వ్యయాన్ని రూ.2,400 కోట్ల నుంచి రూ.18,000 కోట్లకు పెంచారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. దీనికి విరుద్ధంగా, ఖర్చులను అదుపులో ఉంచుకుంటూ అవసరమైన అన్ని అనుమతులు మరియు నీటి కేటాయింపులను సాధించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు వల్ల విశాలమైన ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని, రైతుల చిరకాల అవసరాలు తీరుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నమ్మదగిన నీటి వనరును అందించడం, ఉత్పాదకతను పెంపొందించడం మరియు ప్రాంతమంతటా రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తుందని మంత్రులు విశ్వాసం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన కీలకమైన అనుమతులు, కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకున్న ఘనత ఉత్తమ్‌కుమార్‌రెడ్డిదే.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**ఆర్టీసీ బస్సులో జర్నలిస్టులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**మృతి చెందిన జర్నలిస్టు యోగి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**



జనగామ ఆగస్టు 11 (ప్రజామంటలు):
ఆర్టీసీ బస్సు ఎక్కి జనగామ కు వస్తున్న జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్, కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని జనగామ డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జనగామ డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్ పాలమాకుల జితేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి 4వ స్తంభంగా ఉండి పని చేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం వరంగల్లో ఆర్టిసి బస్సు ఎక్కిన కొందరు జర్నలిస్టు లపై ఆ బస్సు డ్రైవర్ కండక్టర్లు దురుసుగా ప్రవర్తించి, అవమానించిన వారిపై శాఖా పరమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనగామలో ఓ జర్నలిస్టు చనిపోగా అంతిమ యాత్రలో పాల్గొనడానికి వస్తున్న జర్నలిస్టులను బస్సు దిగమని అవమానించడం దారుణం అన్నారు. పురుషుగా ప్రవర్తించిన డ్రైవర్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని మరొకసారి ఇలాంటి సంఘటనలతో పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆయా రంగాలలో నెలకొన్న సమస్యలను జర్నలిస్టులు ప్రజల దృష్టికి తీసుకు వస్తున్నప్పుడు కొందరు ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నారని వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల వరంగల్లో మరణించిన జర్నలిస్ట్ యోగి అతని కూతురు మరణం పట్ల జనగామ డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యులు రెండు నిమిషాలు మౌనంపాటించి శ్రద్ధాంజలి ఘటించారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ రిపోర్టర్లు బత్తిని అశోక్, చీల కిరణ్ కుమార్, గుడికందుల కృష్ణ, వీరస్వామి, లక్ష్మారెడ్డి, ఓంకార్, రవి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిజెట్ ఫలితాలలో ఎన్ఎస్వి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్



జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
స్థానిక ఎన్ఎస్వి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీఎస్సీ బి జెడ్ సి విభాగంలో డిగ్రీ పూర్తి చేసుకొని ఉస్మానియా యూనివర్సిటీ వారు ప్రకటించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలలో జువాలజీ విభాగంలో కొండ బత్తిని సాత్విక స్టేట్ ఫస్ట్ ర్యాంక్స్, సాధించారు అలాగే జంగిలి పావని స్టాటస్టిక్స్ విభాగంలో స్టేట్ 19వ ర్యాంక్ మరియు ఎం కం మ్యాథమెటిక్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాలలో ఏడుగురు విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ జగిత్యాల లాంటి గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యను అందించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం అనేది జగిత్యాల జిల్లాకే గర్వ కారణం గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి రాష్ట్రస్థాయి ర్యాంకులకు వేదికగా నిలుస్తున్న ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల అధ్యాపక బృందాన్ని మరియు కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు, ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఇలాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ముందు నుండే ఒక ప్రణాళికను ఏర్పరచుకొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ డిగ్రీ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యతో పాటుగా పీజీ ఎంట్రెన్స్ లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ శిక్షణ అందించడం ద్వారా ఇలాంటి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం జరిగిందని తెలుపుతూ ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్కే అండ్ ఎన్ ఎస్ వి విద్య సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మరియు ప్రిన్సిపల్ గోపు మునిందర్ రెడ్డి అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు వరకు ఉద్యమం కొనసాగిస్తాం

### జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు

జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజా మంటలు)
తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు అన్నారు .జిల్లా కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా జర్నలిస్టులు తమకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని దీక్షలు కొనసాగిస్తుండగా ఆదివారం దీక్షా శిబిరాన్ని జమాతే ఇస్లాం హింద్ మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ స్థాపక సభ్యులుషాయాబ్ ఉల్ హాక్ అబ్దుల్ అలీం,ఖాజా సలావుద్దీన్, వారు దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు బోనగిరి దేవయ్య ,ఐలినేని నరేందర్ రావు, వొడ్నాల రాజశేఖర్, ప్రసాద్ రావు సంఘీభావం ప్రకటించి జర్నలిస్టుల ఉద్యమ వెంట తాము ఉంటామని తెలిపారు. ఇదిలా ఉండగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముసిపట్ల రాజేందర్, డైరెక్టర్ మల్లేశం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు .



## గాంధీ ఆసుపత్రిలో బోనాల వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్ట్ 11 ( ప్రజామంటలు ) :
గాంధీ ఆసుపత్రిలో ఆదివారం సెక్యూరిటీ, శానిటేషన్?, పేషెంట్? కేర్? సిబ్బంది ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఓపీ బ్లాక్? ఎదురుగా ఉన్న శ్రీబంగారు మైసమ్మ ఆలయం వరకు పోతరాజుల విన్యాసాలు, భాజభజంత్రీలతో మహిళా సిబ్బంది నెత్తిన బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్ళి అమ్మవార్లకు బోనాలు సమర్పించి, మొక్కులను తీర్చుకున్నారు. బోనాల వేడుకల్లో ఆసుపత్రి సెక్యూరిటీ, శానిటేషన్?, పేషెంట్? కేర్? సిబ్బంది పాల్గొన్నారు.





జగిత్యాలలో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ ప్రధాన కార్యాలయం నేటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందని తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

# "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో నిర్వహించాలి:డాక్టర్ బోగ శ్రావణి



జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో నిర్వహించాలి. భారతీయ జనతా పార్టీ జగిత్యాల్ నియోజకవర్గం కార్యాలయం కమల నిలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి మాట్లాడుతూ....జాతి ఐక్యత సమగ్రత పట్ల నిబద్ధతతో గత కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలందరితో పాటు పార్టీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా "హర్ ఘర్ తిరంగా" తిరంగా యాత్రను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు తిరంగ యాత్రలు, బైక్ ర్యాలీలు, సామూహిక జాతీయ గీతాలాపన, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. చిన్న ఇల్లు, పెద్ద ఇల్లు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మగౌరవంతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి హర్ ఘర్ తిరంగ అభియాన్ అనేది ప్రత్యేక వేడుకగా మారింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మండల మరియు బూత్ స్థాయిలో సమ్మేళనాలు, సదస్సులు నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యయనాన్ని స్మరించుకుంటూ స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు స్మారక చిహ్నాలకు నివాళు లర్పించి పుష్పాంజలి ఘటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు,జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, పట్టణ ప్రధాన ఆముద రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల రంగరాజు, ఉపాధ్యక్షులు గాదాస్ రాజేందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలైన 17 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్, నాయకులు క్యాదాసు నాగయ్య, పోతునుక మహేష్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పాల్తేపు శంకర్ కు హైదరాబాద్ లోని హరిహర భవన్ లో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న సందర్భంగా జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నారు. లలిత కళా సంస్థ వారు శంకర్ సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేశారు.




పద్మశాలి సేవా సంఘం, జగిత్యాల ఎన్నికలలో భాగంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి, లక్ష్మణ్ దంపతులు. పద్మశాలి సేవా సంఘం జగిత్యాల ఎన్నికల్లో మొత్తం శాశ్వత సభ్యులు 5270. కాగా అందులో 2873 సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.



నవదుర్గ పీఠక్షేత్రం లలిత సహస్రనామ పారాయణ భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మున్సియల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. ఈ కార్యక్రమంలో నవదుర్గా సభ్యులు మరియు గీత సత్సంగ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




## జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీలో ఓటు ప్రాముఖ్యత పైన విద్యార్థులకు అవగాహన

జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో శుక్రవారం రోజున ఓటు యొక్క ప్రాముఖ్యత, ఎన్నికల పైన అవగాహన కల్పించడానికి స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల స్థాయి నుండి మంచి పౌరులుగా, వారి బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో తెలపడం దీని ముఖ్య ఉద్దేశం. సాధారణ ఎన్నికల మాదిరిగానే వివిధ విభాగాలకు నామినేషన్లను స్వీకరించి, ఇతర విద్యార్థులను తమకు అనుకూలంగా ఓటు వేయమని అభ్యర్థించడానికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు ఫలితాలను ప్రకటించారు. చీఫ్ ప్రిఫెక్ట్ గా విఘ్నేష్,రాగిణి, డిప్యూటీ ప్రిఫెక్టు తౌసిఫ్ అలీ, శ్రీ హంసిక స్పోర్ట్స్ సెక్రటరీ గా అభిరామ్,సంజన, డిసిప్లిన్ సెక్రటరీ గా వశీకర్ లింగ్ , శ్రావ్య , కల్చరల్ సెక్రటరీ గా మహి మాన్విత్ , మధుమిత , ప్రేయర్ కోఆర్డినేటర్ గా లోహిత గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జ్ , లెటర్ ఫర్ అప్రూవల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... "ప్రజాస్వామ్యానికి ఓటే పునాది". ఒక దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ బాధ్యతల పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో ఎన్నికలు నిర్వహించామని అన్నారు. ఈ ఎన్నికలు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపడానికి , వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గెలుపొందిన విద్యార్థులు వారి బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో వివరించి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత, రజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కి వినతిపత్రం సమర్పించిన ఎస్టీయూ నేతలు**

హైదరాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
సమాజ చైతన్యం కోసం తమ జీవితాలను తృణ ప్రాయంగా దారపోస్తున్న అర్హత గల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.టి.యు. నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర ఘననీయమైనదని, సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలుస్తున్న పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పనిచేస్తున్న 90 శాతం మంది జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా ఉచిత ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వం జర్నలిస్టుల కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆ దిశగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఎస్టియు నాయకులు శ్రీనివాసరెడ్డి ని కోరారు. ఎస్టీయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి, సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, నమస్తే ఉపాధ్యాయ పత్రిక కమిటీ, రాష్ట్ర కో కన్వీనర్ పాలేపు శివ రామకృష్ణ ఉన్నారు.



## బలమున్న చోట ప్రశ్నించే గొంతుకలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ అభ్యర్థులు

**స్వాతంత్ర సమరయోధున్ని పరామర్శించిన చాడ వెంకటరెడ్డి**

**భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజామంటలు):**
మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఆదివారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పర్యటించారు. అనంతరం గ్రామంలోని స్వాతంత్ర్య సమరయోధులు బొజ్జపురి వెంకటయ్యను కలిసి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అని, అలాంటి పల్లెల్లో సీపీఐ బలమున్న చోట స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను తప్పకుండా నిలబెడుతామని చెప్పారు. గ్రామాల్లో సీపీఐ అభ్యర్థులను గ్రామ వార్డులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసీలుగా గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతుకలు ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, కొట్టిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి జిల్లా కళాకారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమ కళాకారులను గత ప్రభుత్వం విస్మరించిందని ఉద్యమంతో సంబంధం లేని వారికీ టిఎస్ఎస్ పేరుతో ఉద్యోగాలు ఇచ్చి నిజమైన ఉద్యమ కళాకారులకు అన్యాయం చేశారాని అన్నారు. నాయ్యం చేయాలంటూ ఉద్యమ కళాకారులూ కోర్టు కు వెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని కె సి ఆర్ ఉద్యమ కళాకారులను పదేళ్లు పట్టించుకోలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం గళమెత్తినాం, గజ్జె కట్టినాం, డప్పు దరువులతో ప్రజా పాలనా కోసం పాటుపడినాం, రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేసుకున్నాం కళాకారులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. వచ్చే నెల 9వ తేదీన ఉద్యమాల జిల్లా ఓరుగల్లు నుండే రాష్ట్రములో ఉన్న కళాకారుల జీవితాలలో కొత్త వెలుగు నింపబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుత రవియాదవ్ మాట్లాడుతూ.... ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వ ధ్యేయమని ప్రజా శ్రేయస్సు కోసం ఆరాటపడుతూ పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలకుఏం కావాలో తెలిసిన యోధుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలతో రైతు రుణ మాఫీ చేసి ప్రజల హృదయం లో నిలిచినా ప్రజా నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సకల కళా సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్, సాంస్కృతిక సేవ రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య, ఎదునూరి సమ్మయ్య ఎస్. కె. రాజు, కాంతి నర్సింహా, వైద్యుల రజిత రెడ్డి, శైలజ, నవ్య, సుప్రియ, బరుపట్ల రవి, డప్పు



శ్రీను, శివ పాల్గొన్నారు.

# ఆమనగల్లు గుట్టపై అయ్య విగ్రహం

## చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు): తమిళనాడులో పూజలందుకుంటున్న "అయ్య" లేదా అయ్యనార్, గతంలో తెలంగాణలోనూ పూజించబడినట్లు, అయ్యకు ఆలయాలు కూడా ఉన్నాయని తన పరిశోధనలో వెల్లడైందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామ శివారులో రామలింగేశ్వర స్వామి గుట్టపై రాష్ట్రకూటుల కాలంలో పూజించబడిన "అయ్యనర్ " దేవుని విగ్రహమును గుర్తించారు. తెలంగాణ చరిత్రలోనే అత్యంత అరుదైన ఈ విగ్రహం రాష్ట్రకూట పాలకుల కాలం నాటిదని తెలిపారు.

పశ్చిమ ముఖ ద్వారం ఉన్న రామలింగేశ్వర ఆలయం అనేక ప్రత్యేకతలను కలిగి ఉంది. ధ్వంసమైన బౌద్ధ ఆయక స్తంభములోని ఒక ముక్క శివలింగంగా పూజించబడుతున్నది. రెండు శిలా శాసనాలు బయట ఉండగా పరిష్కరించబడని మరో రెండు శాసనాలు ఉన్నాయి. ప్రత్యేకంగా కనిపించె బ్రహ్మ విగ్రహం పైభాగాన గోడకు ఒక శాసనం, ఆలయం లోపల స్తంభానికి మరొక శాసనము ఉన్నాయి. ఆలయం యొక్క ఉత్తర , దక్షిణంలో ఉన్న కిటికీలకు ద్వార పాలకులు ఉండడం ఇక్కడే కనిపిస్తుంది. ఇక్కడి నందితో పాటు ఆలయం ముందు మహిషాసుర మర్ధిని విగ్రహం మరొక ప్రత్యేకత. ఈ మహిషాసుర మర్ధిని విగ్రహానికి ఆనించి అయ్య విగ్రహం ఉంది. తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ఈ "అయ్య "విగ్రహం చేర్చనున్నది.
అయ్య విలాసాసనంలో కూర్చొని ఉన్నాడు. ఎడమ మోకాలిపై ఎడమచేయి చాచి ఉంది. కుడి చేతిలో గొడ్డలి ఉంది. శిరోజాలు ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్దబడినాయి. ఎడమ కాలికి నడుము నుండి పట్ట బంధం బిగించబడింది. గతంలో పానమట్టంపై ఉండే రంధ్రంలో నిలబెట్టినట్లుగా తెలిపేలా విగ్రహము కింది భాగం ఉంది. విగ్రహం రెండు వైపులా, చేతులు మరియు తల భాగం ధ్వంసమైనది.
గతంలో ఇదే పరిశోధకుడు జనగామ జిల్లా జనగామ





మండలంలోని ఎల్లంల గ్రామంలో అయ్యల కాడ అనే ప్రాంతంలో తొలిసారిగా అయ్య విగ్రహంతో పాటు ఆలయాన్ని గుర్తించారు. ఇప్పుడు ఆమనగల్లు లో కూడా అయ్య విగ్రహాన్ని గుర్తించడంతో తెలంగాణ అంతట అయ్య ఆరాధన ఉందని పరిశోధకుడు తెలిపారు.
అయ్య రాత్రి వేళలో గ్రామాన్ని రక్షించడానికి ఏనుగు లేదా గుర్రంపై బయలుదేరుతాడు. కుక్కలు తోడు వస్తాయి అనేది ఒక నమ్మకం. సకాలంలో వర్షాలు కురిపించి పంటలు దండిగా పండిస్తాడని ప్రజల నమ్మకం. అయ్యప్ప పూర్వ రూపమే అయ్యనార్ అని కొంతమంది చరిత్రకారులు భావిస్తారు.

నవీన శిలాయుగం నుండి అనగా సామాన్య శకం కంటే ముందు ఐదు వేల వేళ్ళ కిందటి నుండే ఆది ఆదిమానవులు జీవించినట్లుగా తెలిపే బద్దులు గుట్టపై (గ్రూవ్స్) ఉన్నాయి. గుట్టపై నాలుగు చోట్ల పిల్లలు జారే జారుడు బండలు ఉన్నాయి. జారగా ఏర్పడిన నునుపు , లోతును బట్టి వెయ్యి ఎండ్ల కిందటి నుండి మనుగడలో ఉన్నాయి.గుట్ట దిగువన సముద్రాన్ని తలపించే చెఱువు ఉంది. చారిత్రిక క్రమాన్ని తెలిపే అనేక శిల్పాలు ఉన్నాయి. పురావస్తుశాఖ అధికారులు సందర్శించి ఈ ఆలయాన్ని, ఇక్కడి విగ్రహాలను రక్షించేలా చర్యలు తీసుకోవాలని పరిశోధకుడు కోరారు.

## యూత్ కాంగ్రెస్ ఎలక్షన్స్

హసన్ పర్తి ఆగస్ట్ 11 (ప్రజామంటలు):



మండల కేంద్రంలో హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోకల జగన్ మోహన్ రెడ్డి, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి కె.ఆర్. దిలీప్ రాజు కు మరియు వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల పవన్ మరియు హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి సౌరం చరణ్ తేజ కు సీతంపేట గ్రామంలో నుండి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల లక్ష్మారెడ్డి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి. మాజీ వైస్ ఎం.పి.పి. బండ రత్నాకర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మదన్ గౌడ్. మాజీ సర్పంచ్ శ్రీరామ్ . మాజీ ఉపసర్పంచ్ భూక్య రాజు మరియు సీతంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ మరియు యూత్ నాయకులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసన

### బాలానగర్ లో శాంతి పాదయాత్ర

సికింద్రాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు):




బంగ్లాదేశ్ లో జరుగుతున్న దాడులు, హత్యకాండను నిరసిస్తూ హిందూ వాణి అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలా నగర్ లో భారీ శాంతియుత పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బంగ్లాదేశీయుల మారణకాండ, దుర్మార్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫిరోజ్ గూడ బస్టాప్ నుంచి ప్రారంభమైన శాంతి పాదయాత్ర బాలానగర్ చౌరస్తా వరకు కొనసాగింది. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించాలని హిందూ వాణి కన్వీనర్ శ్రీనివాస రెడ్డి కోరారు. హిందువుల ఆలయాలను కూల్చడం దారుణమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ విషయంలో జోక్యం చేసుకొని, బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలని కోరారు. బంగ్లాదేశ్ లోని హిందూ ఆలయాలకు కూడ రక్షణ కల్పించి, హిందువుల మనోభావాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి పాదయాత్రలో నమో భారతీయ మోడీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జి.రాజు ముదిరాజ్, శంకర్ రెడ్డి, సురేందర్ రడ్డి, రూప, బీజేపీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, సురేందర్, చెన్నయ్య, హిందూ వాణి కన్వీనర్ శ్రీనివాసరెడ్డి వందలాది మంది హిందుసేన కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు ఆగస్ట్ 11 (ప్రజామంటలు): వేలేర్ మండలం, మల్లికుదుర్ల గ్రామానికి చెందిన సారంపల్లి అమరేందర్ రెడ్డి బైక్ ఆక్సిడెంట్ లో మృతి చెందగా,విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలవేసి, అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారంపెల్లి అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కందగిరి ఆలయంలో కోటి కుంకుమార్చన

సికింద్రాబాద్, ఆగస్ట్ 11 ( ప్రజామంటలు):





పద్మారావునగర్ లోని స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆదివారం కోటి కుంకుమార్చన పూజలు ప్రారంభమయ్యాయి. వారణాసి కి చెందిన స్వామి అభిషేక్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో విశ్వశాంతి, సనాతన ధర్మం, హిందూమత రక్షణకు కోటి కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి తెలిపారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు కోటి కుంకుమార్చన పూజలు జరగనుండగా, ఆదివారం నాటి పూజల్లో వందలాది మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ టోర్నమెంట్



జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు): స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జనగామ పట్టణంలోని 11వ, 12వ వార్డ్ లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు వార్డుల, యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మొదటి బహుమతిగా 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగ యుగంధర్ మొదటి బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి గా 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెనగందుల వెంకటేష్ 2000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, ఎనగందుల వెంకటేష్, బిర్రు సత్యనారాయణ, బొంతపల్లి చిన్న, కాముని సమ్మయ్య, పిట్టల శ్రీను, దోర్నాల శ్రీనివాస్, బిర్రు రామకృష్ణ, బిర్రు శ్రీను పల్ల శ్రీను, మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ లింగాల ఘనపురం శాఖ ఏకగ్రీవ ఎన్నిక

జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టిపీ టిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరి డిమాండ్ చేశారు.లింగాల ఘనపురం మండల టిపీటియఫ్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు యం .గణేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఆర్థిక నివేదికను ప్రధాన కార్యదర్శి శివకుమార్ ప్రవేశపెట్టారు. తదనంతరం నూతన మండల శాఖ ఎన్నికలు జిల్లా ఎన్నికల పరిశీలకులు ఉప్పల శ్రీ హరి మండల నిర్మాణ బాద్యులు వజ్రయ్య నిర్వహించారు. నూతన టిపీ టీయఫ్ మండల కమిటీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ కళ్లేం,ప్రధాన కార్యదర్శి రాజయ్య చీటూర్, ఉపాధ్యక్షులు యండీ. ఖాషీం వనపర్తి, భారతమ్మ కల్లేం, కార్యదర్శులు శ్రీనివాసాచారి కుందారం, సత్యనారాయణ కళ్లేం, భాస్కర్ కుందారం, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాములు లింగాల గణపురం, మధుసూదన్ రెడ్డి కొత్తపల్లి ఆడిట్ కమిటీ కన్వీనర్ నర్సింహరావు, శ్రీనివాస్ బాబు, అకాడమిక్ సెల్ కమిటీ కన్వీనర్ ఉప్పలయ్య, తిరుపతయ్య కార్యవర్గ సభ్యులు వీరయ్య, జోతీర్మయి, నరేందర్ యాదవ్, ప్రమీలారాణి ఏకగ్రీవంగా కమిటీ ని ఎన్నుకున్నారు.

## జనగామలో రూ. 5 భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో 5 రూపాయల భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీంరాజు ప్రభుత్వాన్ని కోరారు. జనగామ పట్టణ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ ఆర్టీసీ బస్ స్టాండ్ ప్రతిరోజు కొన్ని వేల మంది వస్తూ వెళ్తూ ఉంటారని, జనగామ జిల్లావ్యాప్తంగా నిరాశ్రయులు అనాథలు జనగామలోని ఆర్టీసీ బస్టాండు రైల్వే స్టేషన్ వద్ద తలదాచుకుని జీవనం సాగిస్తున్నారని అన్నారు. వరంగల్, హైదరాబాద్ జంట నగరాలలో 5 రూపాయల భోజనం ఎలా ఏర్పాటు చేశారో అలాగే జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం జనగామ మున్సిపల్, జనగామ జిల్లా కలెక్టర్ స్పందించి రెండు క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఇప్పటికి దాదాపు రెండుసార్లు విన్నవించామని తెలిపారు.



## శాంతి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గొల్లపల్లి ఆగస్ట్ 11 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శాంతి పిల్లల హాస్పటల్ డా " కళ్ళెం దీపక్ రెడ్డి, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిని చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, డాక్టర్ దీపక్ రెడ్డి ని సన్మానించారు శాంతి హాస్పటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావు మల్లక్క-సత్తయ్య, రెవెళ్ల సత్యనారాయణ, సంగెం తిరుపతి, గడప రవి, రంగ మల్లేశం, మోహన్ పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com